## ఖదీర్ ఖాన్ మృతి కేసులో బాధ్యులపై

# హత్య కేసు నమోదు చేయాలి

- బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, ఫిబ్రవరి24(కెరటం ప్రతినిధి)**

మెదక్ జిల్లాలో లాకప్ డెత్‌కు గురైన ఖదీర్ ఖాన్ మృతికి కారకులైన పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులు, ముస్లింలతో కలిసి రైల్వే మస్జిద్ ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలి చేసుకుని బతికే ఖదీర్ ఖాన్‌కు ఎలాంటి ఆధారాలు లేకపోయినా చైన్ స్నాచింగ్ చేశారని అక్రమంగా అరెస్టు చేసి కొట్టారన్నారు. నాలుగు రోజుల వరకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని, తీవ్రంగా గాయపడి ఆరోగ్యం క్షీణీస్తే గుట్టుచప్పుడు కాకుండా ట్రీట్‌మెంట్ చేయించి రిపోర్టులు తగులబెట్టారని ఆరోపించారు. గతంలో అడ్డగుడూర్ పోలీసు స్టేషన్‌లో కూడా ఇలాగే మరియమ్మను చంపేశారన్నారు. పోలీసు దెబ్బలకు మృతి చెందిన ఖదీర్ ఖాన్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని, డబుల్ బెడ్ రూం ఇల్లు, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీం,షేక్ ఫారూఖ్, ఎండీ.అఫ్రోజ్, సజీద్, సమీర్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.





## హిటాచి ఏటీఎం సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**శామ్, ఫిబ్రవరి24(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన హిటాచి ఏటీఎం సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై చేతుల మీదుగా ప్రారంభించారు. తొలిత కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో బ్రాంచ్ ఓపెన్ చేయడం సౌకర్యవంతమైన మేలి రకమైన సేవలు అందించాలని కోరుకుంటున్నామని ఆయన కోరారు.



# ప్రజా హృదయ నేత సంభాని

- ఏఐసీసీ మెంబర్‌గా సంభాని నియామకం అభినందనీయం
- కాంగ్రెస్ పార్టీ పురోగాభివృద్ధిలో ఎనలేని కృషి
- హర్షం వ్యక్తం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య

**శామ్, ఫిబ్రవరి24(కెరటం ప్రతినిధి)**

ప్రజా హృదయ నేత సంభాని చంద్రశేఖర్ అని, ఏఐసీసీ మెంబర్‌గా మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నాయకులు సంభాని నియామకం అభినందనీయమని, కాంగ్రెస్ పార్టీ పురోగాభివృద్ధిలో ఎనలేని కృషి చేశారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) మెంబర్‌గా నియమిం చడం పట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శు క్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) మెంబర్‌గా నియమించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి సాయశక్తులా శ్రమించే విజన్ ఉన్న నాయకుడు సంభాని అన్నారు. సంభాని చంద్రశేఖర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో





రాయల శాంతయ్య

మూడు సార్లు ఎమ్మెల్యేగా, 2004 నుండి 2009 వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేస్తూ... పార్టీని రాష్ట్రంలో అభివృద్ధి చేయడంలో ఎంతో శ్రమించారని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడేవారికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) మెంబర్‌గా సంభాని చంద్రశేఖర్‌ను నియమించడం పట్ల బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంథోటి పాల్, కాంగ్రెస్ పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు బొమ్మిడి మల్లిఖార్జున్, సోషల్ మీడియా కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలూరి రాజేష్, కాంగ్రెస్ నాయకులు శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీను, మొద్దు శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## ఏఐసీసీ 85 ప్లినరిలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఫిబ్రవరి24(కెరటం ప్రతినిధి)**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ స్టీరింగ్ సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు, పార్టీ ప్రయోజనం కోసం సీడబ్ల్యూసీ సభ్యులందరు కృషి చేయాలనీ తీర్మానం చేశారు. కాగా 2024 లోక్‌సభ ఎన్నికలకు రోడ్ మ్యాప్‌ను రూపొందించడంతో పాటు, బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలను ఖరారు చేయడం వంటి వాటిపై ఈ ప్లీనరీలో కీలక నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ తీసుకోనున్నట్టు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. అలాగే గ్రామ, మండల, వార్డు స్థాయిలలో పార్టీ యూనిట్ల ఏర్పాటు వంటి పలు మార్పులతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి 30 సవరణలను కూడా చేయనున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు చతిస్గడ్ హెూంశాఖ మంత్రి సాహుని కలిసిన వారిలో ఓబిసి నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, ఏఐసీసీ మెంబర్ వీకే చెన్నై తదితరులు ఉన్నారు.

